ఏ నిమిషానికి ఏమి జరుగునో...?

బి. కిషోర్

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రయాణీకులతో సందడిగా ఉంది. ఆటోలో నుండి దిగి వేగంగా విచారణ కేంద్రం దగ్గరకు వచ్చి "సార్... సికింద్రాబాద్ టు గుంటూరు వెళ్ళే ట్రైన్ ఎన్ని గంటలకు వుంది" అని అడిగాడు రాజశేఖర్.

"పన్నెండు గంటలకు వుంది. ప్రక్కన వున్న కౌంటర్‌లో టిక్కెట్లు ఇస్తున్నారు. 3 నెంబర్ ప్లాట్‌ఫారం మీదకి వస్తుంది" అని విచారణ కేంద్రంలో అతను చెప్పాడు.

రాజశేఖర్ వాచ్ వైపు చూశాడు. పదకొండు ఇరవై నిమిషాలు టైం అయింది. ప్రక్కన వున్న కౌంటర్‌లో గుంటూరు జిల్లా పెదకూరపాడుకు టిక్కెట్ తీసుకున్నాడు రాజశేఖర్.

క్యాంటీన్ వైపు నడుస్తూ సిగరెట్ వెలిగించాడు. అక్కడ వున్న అద్దంలో చింపిరిగా వున్న తన జుట్టును వెనక్కి దువ్వుకున్నాడు. నా హెయిర్ "మెగాస్టార్ చిరంజీవి" హెయిర్‌లా వుంది. మేనమామ కూతురు సుబ్బలక్ష్మిని తలుచుకొని మనసులో నవ్వుకున్నాడు. నా అందం సుబ్బుకే సొంతం అని అనుకున్నాడు రాజశేఖర్.

కొద్ది నిమిషాలలో 3వ నెంబర్ ప్లాట్‌ఫారం మీదకి "సికింద్రాబాద్ టు గుంటూరు ఎక్స్‌ప్రెస్ వస్తుంది, యువర్ అటెన్షన్ ప్లీజ్!" అని ఎనౌన్స్ వచ్చింది.

ఒకటవ ప్లాట్‌ఫారం నుండి మూడవ ప్లాట్‌ఫారం దగ్గరకు వచ్చాడు రాజశేఖర్. ట్రైన్‌లో కిటికీ ప్రక్కన కూర్చున్నాడు. తన చేతిలో వున్న "ప్రియదత్త వారపత్రిక" తిరగేస్తున్నాడు. ప్రక్కన ప్లాట్‌ఫారం మీదకి మరో ట్రైన్ హోరున శబ్దం చేస్తూ ఆగింది. ఆ వేగానికి అతని ముంగురులు ఎగురుతూ నాట్యం చేస్తున్నవి. వాటిని సర్దుకుంటూ బయటకు చూశాడు.

ప్రయాణీకులతో కళకళలాడుతున్న ప్లాట్‌ఫారం మీదకి జనం మధ్య నుండి ఓ మెరుపు తీగెలా అప్పుడే భువినుండి దివికి దిగివచ్చిన దేవకన్యలా వుంది ఓ అమ్మాయి.

రాజశేఖర్ దృష్టి ఆ అమ్మాయి మీద పడింది. తెలుపుమీద గంధపు కలర్ పూతతో కూడిన పంజాబీ డ్రెస్. దానిమీద చున్నీతో దూసుకువస్తున్నది జనం మధ్యనుండి. ఆమె వేసే అడుగులు లయబద్ధంగా వున్నవి. ఆమెనే కనురెప్ప వేయకుండా చూస్తున్నాడు రాజశేఖర్.

"ఔరా! ఎవరీ అపురూప సౌందర్యరాశి మమ్ములనే కదలింపజేయుచున్నది" అని పౌరాణిక నాటకంలో తన ఫ్రెండ్ 'కీచకుడు' పాత్రలో వాడిన డైలాగ్ గుర్తుకు వచ్చింది రాజశేఖర్‌కి.

ఆమె నేరుగా తన ఎదురు సీట్లో కూర్చొంది. అతను ఆమె రావటంతో బిడియంతో మళ్ళీ 'ప్రియదత్త' చదవటంలో మునిగిపోయినట్లు నటిస్తూ ఆమెను ఓరగా చూస్తున్నాడు. ఇంతలో ఆమె దగ్గరకు అరవై సంవత్సరములు వయస్సు గల అతను వచ్చి జేబులో నుండి కొంత డబ్బు ఇచ్చి "స్వప్నా జాగ్రత్త! నేను వెళుతున్నాను. నీవు మళ్ళీ వారం రోజుల లోపు వచ్చేయ్... జాగ్రత్త...! వెళ్లిన వెంటనే ఫోన్ చేయి... నీ ఫోన్ కోసం ఎదురు చూస్తుంటాను. రంగారావు బాబాయిని, పిన్నిని, సుబ్బులక్ష్మిని అడిగినట్లు చెప్పు! నాకు కుదరటం లేదు. అందుకే నేను రావటంలేదని రంగారావు బాబాయితో, సతీష్ అన్నయ్యతో కూడా చెప్పు... జాగ్రత్త! చెట్లవెంట, పుట్లవెంట తిరగకు! మీనాక్షిని, ఆంటీని కూడా అడిగినట్లు చెప్పు!" అని అన్నారు.

"అలాగే నాన్నగారూ! వెంటనే ఫోన్ చేస్తాను" అంది స్వప్న.

ఆ పేర్లు అన్నీ వినేసరికి రాజశేఖర్ షాక్ అయ్యాడు.

ట్రైన్ అరుపుకి తేరుకుని "ఆ!... మీ చుట్టాలకు వున్న పేర్లు ఎవ్వరికీ వుండవా?" అని అనుకున్నాడు రాజశేఖర్. ఎదురుగా వున్నా మరోసారి చూశాడు ఆమెని.

విశాలమైన నుదురు... పొడవైన శిరోజాలా... ఆల్చిప్పల్లాంటి కళ్ళు... శంఖంలాంటి మెడ... మృదువైన చెక్కిళ్ళు...లేత తమలపాకులులాంటి అధరాలు... ఎత్తయిన వక్షాలు... సన్నని నడువు... గుండ్రని పిరుదులు... తియ్యని స్వరం... రెండు కళ్ళ మధ్య గుండ్రని చందమామలాంటి బొట్టు... కళ్ళకి కాటుక... ఆమె ప్రతి అణువుచూసి కనువిందు చేసుకున్నాడు రాజశేఖర్.

మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే ఆమె అందం అతనికి పిచ్చెక్కిస్తోంది. మనసులో సుబ్బలక్ష్మి గుర్తుకు వచ్చి తమాయించుకున్నాడు.

సుబ్బలక్ష్మిని చిన్నప్పటినుండి వరసకి తనకి మరదలు అయినా భార్యగానే ఊహించుకుంటున్నాడు. పెద్దవాళ్ళు కూడా వీరిద్దరినీ దంపతులుగానే భావిస్తున్నారు.

మనసు వికలమైపోతోంది. ఇంతకీ ఈ స్వప్న స్వప్నలోకాలనుండి దిగివచ్చిందా? నా మనస్సుని పాడుచేయటానికి నాకు కనిపించిందా? ఎంతో మంది పాసింజర్స్ కలుస్తూ వుంటారు. వాళ్ళ ఊరు వస్తే దిగి వెళ్ళిపోతుంటారు. అంతమాత్రాన పరాయి స్త్రీ మీద మోజు తనకు తగదు అని మనసులోనే సమర్థించుకుంటున్నాడు రాజశేఖర్.

స్వప్న... అతనిని... అతని చూపులను... అతని ఆలోచనలను గమనిస్తోంది. ఇతనిని చూస్తుంటే బుద్ధిమంతుడిలా ఉన్నాడే... ఇతను ఎక్కడికి ప్రయాణం... అడిగి తెలుసుకుంటే... "జస్ట్ టైం పాస్" అవుతుంది అనుకుంటూ "సార్! మీ చేతిలోని 'ప్రియదత్త' బుక్ నాకు ఒక్కసారి ఇవ్వగలరా?... ఒక్క అరగంట చదివి

లండన్ మీద చిలుకల దాడి

ఆంగ్లేయులు మనదేశాన్ని రెండు వందల సంవత్సరాల పైన పరిపాలించారు. మనలను బానిసలుగానే భావించుకున్నారు. సరే రోజులు మారాయి. మనకి స్వాతంత్ర్యం వచ్చింది. అంతో ఇంతో మనమూ ముందుకు పోతున్నాం. అంతేకాదు, రివర్స్‌లో మనమే గౌరవప్రదంగా ఇంగ్లండ్‌కి వలస పోతున్నాం. ఇటీవల వారే భారత్ శాస్త్రవేత్తల అవసరం ఉందని అంటున్నారు.

ఈ పరిస్థితుల్లో సామాన్య పౌరుడి మనోభావాలెలా ఉంటాయో వామపక్షాలవారు అలా అలా ఊరుకున్నా "దక్షిణ" పత్రికాధిపతులకి (రైట్‌వింగ్ ప్రెస్) గుర్రుగానే ఉంది.

అది అలా ఉంచండి. ఇప్పుడు వాళ్ళకి కొత్త సమస్య పుట్టుకొని వచ్చింది. విశేషం ఏమంటే చిలుకల సంఖ్య ఇంగ్లాండ్‌లో పెరిగిపోతోంది. అవీ భారత చిలకలు. అలాగే వాటి దగ్గర బంధువులు పరాకీట్లు ఆసియాదేశాల నుంచి అక్కడికి వస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఈ సంతతి 30 శాతం అధికం అవుతున్నాయి.

ఇక రిసెర్చి సంస్థలకు తలనొప్పి పట్టుకుంది. ఇవి ఎలా వస్తున్నాయి, ఎలా అధికమవుతున్నాయి, వాటి ప్రభావం దేశం మీద ఎలా ఉంటుంది.

సరే! ప్రాజెక్ట్ పరాకీట్ అమలులోకి వచ్చింది. ఇవేమీ పెంపుడు చిలుకలు కావు. నూటికి నూరుపాళ్ళు అటవీ పక్షులు. ఇంగ్లాండ్‌కి ఏ ముప్పు తీసుకొని వస్తాయో కదా!

ప్రస్తుతానికి ఇవి పొలాలు పంటల మీద మక్కువ చూపడం లేదు. సరాసరి లండన్ నగర మధ్యలోనే తిష్ఠ వేశాయి. నగర జీవనానికి ముచ్చట పడిపోతున్నాయి.

దేశ వన్య ప్రాణుల మనుగడకి ఇవి ఏ ముప్పు తీసుకొని వస్తాయో అని హడలిపోతున్నారు. వీటివల్ల దేశవాళి పక్షులకి ఏ వ్యాధులు వస్తాయో! అసలే బర్డ్ ఫ్లూతో నానా అవస్థలు పడుతున్నారు.

- జమ్మి కోనేటిరావు

ఇస్తాను" అని అడిగింది స్వప్న.

ఆమె తియ్యని స్వరం అతని మదిలో వీణ మీటినట్లు అన్పించింది రాజశేఖర్‌కి.

"తీసుకోండి... నో ప్రోబ్లం...!" అంటూ పత్రికని అందించాడు.

పత్రికని అరగంటలో చదివి "సార్! ఇదిగోండి మీ బుక్" అని అందించింది స్వప్న.

"ఇంతకీ మీ పేరు" అని అడిగింది స్వప్న.

"నా పేరు రాజశేఖరం"

"మీరు చదువుకుంటున్నారా? లేక ఏదైనా ఉద్యోగం చేస్తున్నారా?" అందామె.

"బి.హెచ్.ఇ.ఎల్. కంపెనీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా జాబ్ చేస్తున్నాను" అంటూ టెన్షన్‌తో ఆమె అడిగిన దానికి జవాబు చెపుతున్నాడు.

"మీరు చాలా టెన్షన్‌తో జవాబు చెపుతున్నారు. ఆడవాళ్ళతో మాట్లాడటం అంటే మీకు భయమా?" అంది స్వప్న.

"లేదు... లేదు... పరాయి స్త్రీలతో మాట్లాడాలంటే టెన్షన్‌కాక ఏమిటి?" అన్నాడు రాజశేఖర్.

"ఫ్రీగా మూవ్ అవ్వండి" అంది స్వప్న.

టెన్షన్ నుండి తేరుకుని కొంచెం... ఫ్రీ అయి "మీరు ఏ ఊరు ప్రయాణం?" అన్నాడు రాజశేఖర్.

"పెదకూరపాడు... మా బాబాయిగారి అబ్బాయి పెళ్ళి... అందుచేత నేను వెళుతున్నాను" అంది స్వప్న.

ఆమె చెప్పిన సమాధానానికి రాజశేఖర్ నివ్వెరపోయాడు.

"ఏమిటి పెదకూరపాడులో మీ బాబాయి వున్నారా?" అన్నాడు రాజశేఖర్.

"ఆ... మా బాబాయి పేరు రంగారావు. మా అన్నయ్య పేరు సతీష్. మా అక్క పేరు సుబ్బలక్ష్మి. వాళ్ళ ఇంటికి నేను ఒక్కదాన్నే వెళుతున్నాను" అంది స్వప్న.

"ఇంతకీ మీరు ఎక్కడికి ప్రయాణం?" అడిగింది స్వప్న.

"మా పెద్దమామయ్య కుమార్తె అన్నమాట. మా పెద్దమామయ్యని కూడా నేను చూడలేదు. ఈ అమ్మాయిని ట్రైన్ ఎక్కించింది మా పెద్దమామయ్య అన్నమాట" అని మనసులోనే అనుకున్నాడు రాజశేఖర్.

స్వప్న అడిగిన ప్రశ్నకి మళ్ళీ తన ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టి... "నేను కూడా పెదకూరపాడు వస్తున్నాను" అన్నాడు రాజశేఖర్.

"మీరు ఎవరింటికి వెళుతున్నారు. అక్కడ మీకు బంధువులు ఉన్నారా?" అంది స్వప్న.

"నేను మా ఇంటికి వెళుతున్నాను. ఆ తర్వాత మా మేనమామ కొడుకు సతీష్ పెళ్ళికి వస్తున్నాను"

"వాట్! సతీష్ మీ మేనమామ కొడుకా?" అని ఆశ్చర్యపోయింది స్వప్న.

"మీరు మీనాక్షీ ఆంటీగారి అబ్బాయి అన్నమాట. స్వయాన నాకు బావ... మన చుట్టరికం భలే కలిసిందిలే" అంటూ కన్నుగీటింది స్వప్న.

ఆమె సంతోషానికి అవధుల్లేవు. మరింత ముందుకు వంగి "మరి మీ బావ సతీష్‌కి ఏమి ప్రెజంటేషన్ ఇస్తున్నారు?" అంది స్వప్న.

"రిస్ట్ వాచ్..." అన్నాడు రాజశేఖర్.

"ఏదీ చూపించండి" అంది ఆమె.

తన సూట్‌కేస్‌లో నుండి రిస్ట్ వాచ్ తీసి ఆమెకిచ్చాడు.

అతని చేతిలోనుండి ఆమె తీసుకునేటప్పుడు అతని చేతి స్పర్శకి ఆమె పులకించిపోయింది. బిత్తరపాటుతో రిస్ట్‌వాచ్ వేపు చూస్తూ తనలో తాను ముసి ముసి నవ్వులు నవ్వుకుంది స్వప్న.

ఆమె ముసి ముసి నవ్వుకు అతను ఇబ్బందిగా ఫీల్ అవుతున్నాడు.

రిస్ట్‌వాచ్ అతనికిచ్చేటప్పుడు రిస్ట్‌వాచ్ చేతిలో పెట్టేటప్పుడు అతని చేతిని సున్నితంగా నొక్కి కైపుతో కవ్వించింది.

ఆమె చేష్టలకు సిగ్గుతో మౌనం వహించాడు రాజశేఖర్.

ట్రైన్ వేగంతోపాటు ఆమె మదిలో గిలిగింతలు, కోరికలు రగులుతున్నాయి. ఎలా అయినా బావని తన సొంతం చేసుకోవాలి అని దృఢనిశ్చయం చేసుకుంది.

ఆమెలో అలజడి... మనసులో ఘర్షణ మొదలయింది. ఆమె మదిలో కోటివీణలు మ్రోగినట్లు అయింది.

అతను ఆలోచన అంతా ఆమె అందం మీద కోరిక కలిగినా, మరొక వేపు సుబ్బలక్ష్మి గుర్తుకు రావటం సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నాడు.

పెదకూరపాడు చేరుకుంటుంది ట్రైయిన్. ఎవరి లగేజీ వారు పట్టుకుని రెడీ అయ్యారు. ఒకరు వెనుక మరొకరు, స్వప్న వెనుక రాజశేఖర్ నడుస్తున్నాడు. గేటు దగ్గర జనం గుమికూడి ట్రైయిన్ నుండి దిగటానికి తోసుకుంటున్నారు. స్వప్న వెనుదిరిగి, బావని మరొకసారి చూసుకొని అతని స్పర్శకోసం నడుస్తూ వెనుకకు త్రోసింది.

"స్వప్నా పద... తొందరగా పద...!" అన్నాడు రాజశేఖర్.

"ఉండు బావా... వాళ్ళు నడవాలి కదా! అంత తొందర ఎందుకు? మీ ఊరు చూడాలని అంత కోరికగా ఉందా?" అంది స్వప్న.

"మా పెద్దమామయ్య లవ్ మ్యారేజ్

సంచలనం సృష్టించిన రాజా జిక్కి వివాహం

ఎన్నో చిత్రాలకు పాటలు పాడి, సంగీత దర్శకత్వం వహించిన ఎ.ఎమ్. రాజా, తను సంగీతం సమకూర్చిన తమిళ చిత్రం "మహేశ్వరి"లో పాటలు పడిన గాయని జిక్కిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఈ వివాహం సంగతి ఆనాటి తమిళ పత్రికలు 'రాజా జిక్కి వివాహం' అని ప్రచురించాయి. ఆ వార్త చదవగానే పలువురు రాజా జిక్కి పెండ్లి ఏమిటి? అని ఆశ్చర్యపోయారు.

రాజాజీ అంటే ఆనాటి భారత ప్రథమ గవర్నర్ జనరల్ పదవిని నిర్వహించిన డా॥ సి. రాజగోపాలాచారి. ఈయనను అందరూ రాజాజీ అని పిలుస్తుంటారు. ఈ మహా మేధావికి పెండ్లా అని కొందరు పొరపాటుగా భావించారు. తరువాత అసలు సంగతి తెలిసి ఊపిరి పీల్చుకున్నారట!

- పి. ఆదికేశవరావు

అమితాబ్ హీరోయిన్!

మధ్య వయస్కులైన హీరోయిన్లే అమితాబ్ ప్రక్కన హీరోయిన్లుగా చేయడానికి వెనకాడుతుంటే ఈషాకొప్పీకర్ మాత్రం ఒక్కసారైనా ఆయన ప్రక్కన హీరోయిన్‌గా నటించాలని తహతహలాడిపోతోందట. దీనికోసం అమితాబ్ హీరోగా తీసేవారెవరా అని ఆరాతీసి మరీ ఆయనే హీరో అయితే, నాకే హీరోయిన్‌గా అవకాశమివ్వండంటూ నిర్మాతలను వేదించుకుతింటోందట!

చేసుకోవటం వలన అతను కుటుంబ సంబంధాలకు దూరమయ్యాడు" అని అమ్మ చెప్పింది. ఆ మామయ్య కూతురు ఈ స్వప్న. బాగా అల్లరి చేస్తోంది. బాగా గడుసుపిల్ల..." అని మనసులోనే అనుకున్నాడు రాజశేఖర్.

"స్వప్నా... నీవు ఇప్పుడు నాతో మా ఇంటికి వస్తావా?" అన్నాడు.

"లేదు... బావా!... బాబాయి వాళ్ళ ఇంటికి వెళ్ళి... రేపు ఉదయం సుబ్బలక్ష్మి నేను కలిసి వస్తాము. నీవు ఇంటిలోనే ఉండు" అంది.

❋ ❋ ❋

పెదకూరపాడులో ఉన్న బాబాయి ఇంటికి వెళ్లింది స్వప్న. బాబాయి, పిన్ని కలిసి మర్యాదలతో ముంచెత్తారు.

రాజశేఖర్ వచ్చాడు అని తెలిసి సుబ్బలక్ష్మి జున్ను తెచ్చింది. సుబ్బు, స్వప్న కలిసి అతనింటికి వచ్చారు. "అత్తయ్యా బావకి ఇష్టం అని జున్ను తెచ్చాను. బావ నా కోసం ఏమి తెచ్చాడో" అని సుబ్బలక్ష్మి లోపలికి వెళ్ళి అంతా వెతకసాగింది.

"నీ కోసం బావ చీర తెచ్చాడు" అని మీనాక్షిగారు చీర తీసి చూపించారు.

ఇది చూసిన స్వప్న డీలా పడిపోయింది.

బావ సుబ్బలక్ష్మిని పెండ్లి చేసుకున్నా ఫర్వాలేదు. తనతో ఒక్క రాత్రి గడిపినా చాలు అని అనుకుంటోంది. ఈలోగా రాజశేఖర్ వచ్చాడు.

"హలో బావా!" ఇంటికి రమ్మని నీవు ఊరంతా షికారు కొడుతున్నావా? నీతో పాటు నన్ను తీసుకువెళ్ళవచ్చుకదా!" అంది స్వప్న.

"ఇది పల్లెటూరు...సికింద్రాబాద్ కాదు. ఆడవాళ్ళతో మగవాళ్ళు కలిసి వెళితే అందరూ నవ్విపోతారు" అంది సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మిని పిలిచి "సుబ్బూ నీకు చీరె నచ్చిందా?" అని అడిగాడు రాజశేఖర్.

"బాగుంది బావా" అంది సుబ్బు.

"స్వప్నా ... ఇటురా" అని పిలిచింది మీనాక్షిగారు.

స్వప్న వంటగదిలోకి వెళ్ళింది.

ఇదే అదునుగా చూసి సుబ్బు నడుం మీద చేయి వేసి దగ్గర లాగుకొని ముద్దు పెట్టబోయాడు రాజశేఖర్.

"ఛీ... పో బావా...! ఎవరయినా చూస్తే బాగోదు" అంది సుబ్బు.

"చూడకపోతే ఫర్వాలేదు అన్నమాట! అయితే రాత్రి పదిగంటలకి నీ దగ్గరకు వస్తాను. రెడీగా ఉండు" అన్నాడు రాజశేఖర్.

"అమ్మో...! నీవు రావద్దు"

"ఏం... ఎందుకు? నేను చాలాకాలం తర్వాత వచ్చాను కదా, నేను కాబోయే భర్తను కదా, కొంచెం అడ్వాన్స్ అంతే! నీవు వంటగదిలో ఒక్కదానివే పడుకో!... నేను తప్పని సరిగా వస్తాను!" హెచ్చరించాడు రాజశేఖర్.

ఈ సంభాషణ అంతా విన్నది స్వప్న.

ఈ రాత్రికి బావని తన సొంతం చేసుకోవాలి అని దృఢ నిశ్చయం చేసుకుంది స్వప్న.

ఇంటికి వెళ్ళి పెళ్ళిపనులలో సతమతమయ్యింది సుబ్బలక్ష్మి. స్వప్న మాత్రం పై పనులు చేస్తుంది. టైం ఎనిమిది గంటలు అయ్యింది. ఈ టీవీలో ప్రోగ్రామ్ చూస్తూ అక్కడే నిద్రలోకి జారుకుంది సుబ్బలక్ష్మి. స్వప్నకి బావ చెప్పిన సంగతి గుర్తు వుండి టైం వేపు చూస్తూ టీవీ ఛానల్స్ త్రిప్పుతూ కాలం కోసం ఎదురు చూసింది.

ఇంటిలో అందరూ నిద్రలో మునిగిపోయారు. మెల్లిగా లేచి వంటగదిలో మంచం వేసింది. దాని మీద జారబడింది. ఇంతలో అడుగుల చప్పుడు వినిపించింది. అంతా చీకటిమయం. తలుపు దగ్గరగా వేసి ఉంది.

"సుబ్బూ... సుబ్బూ..." అని పలికింది ఆ కంఠం.

"బావ రానే వచ్చేశాడు. బావతో రాత్రి గడుపుతున్నాను" అని సంతోషంతో ఉప్పిళ్ళూరుతోంది. కండపుష్టికలవాడు తన అందాన్ని ఆరబోయటానికి సిద్ధపడింది స్వప్న.

"ఊ...ఊ...ఊ..." అని పిలికింది స్వప్న.

మెల్లిగా తలుపు తీసాడు. అంతా చీకటిమయం. రాజశేఖర్ అతను చేతులు ఆమె నడుం మీద వాలాయి. అతని స్పర్శకి తన్మయురాలు అవుతోంది. ఆమె తన రెండు చేతులతో ఆతనిని పైకి లాక్కుంది. అతనిని పెనవేసింది.

అతనిలో కలిగే ప్రతి కదలిక ఆమెలో తియ్యదనాన్ని కలిగిస్తోంది. గాజుల సవ్వడికి అతనిలో కోరిక అధిగమిస్తోంది. ఆమె శరీరం నుండి వెలువడే సుగంధ ద్రవ్యాల సువాసన ఆమెని విడువకుండా వివశుడ్ని చేస్తున్నాయి. "కామక్రీడ" అంతిమ దశలో అతని కాలు వెళ్ళి ప్రక్కన వున్న పళ్ళానికి తగిలింది. పళ్ళెం క్రిందపడి శబ్దం చేయటంతో సుబ్బలక్ష్మి నాన్న రంగారావు గారు వంటగదిలోకి వచ్చారు.

వీరిని ఆ విధంగా చూసేసరికి నివ్వెరపోయాడు రంగారావుగారు.

రాజశేఖర్‌కూడా నిర్ఘాంతపోయాడు.

ఇంతసేపు సుబ్బలక్ష్మి అనుకున్న రాజశేఖర్, స్వప్నని చూసేసరికి మెదడు మొద్దుబారిపోయింది.

రంగారావుగారు, వాళ్ళ అన్నయ్యకి విషయం తెలియజేసి, సతీష్ పెళ్ళితోపాటు స్వప్న, రాజశేఖర్‌ల పెళ్ళి కూడా జరిపించారు.

సుబ్బలక్ష్మి కళ్ళనీళ్ళు తుడుచుకుని బావకి, స్వప్నకి రెండవరాత్రికి పాన్పుపై పూలు అమరుస్తోంది. స్వీట్స్, పండ్లు వగైరా అమర్చింది.

గదిలో రెండవ రాత్రికి రెడీ అయ్యాడు రాజశేఖర్. అధికారంగా రెండవ రాత్రికోసం పాలగ్లాసుతో స్వప్న గదిలోకి కుడికాలు పెట్టి ఎంట్రీ ఇచ్చింది.